

సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

గురువారం 5 ఫిబ్రవరి 2026 | పేజీలు 8






# నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- సి.వసంత సంతోష్ గౌడ్
- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

**నాగర్‌కర్నూల్, రూరల్, సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి. వసంత సంతోష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపిస్తే వార్డు అభివృద్ధిని మాటలతో కాదు – పనులతో చేసి చూపిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాగనూలు గ్రామంలో అనేక అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని ఆమె గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు ఏనాడూ పట్టించుకోని సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని పరిష్కరిస్తోందని తెలిపారు.

**వర్షాకాలంలో నరకం...** ఇప్పుడు పరిష్కార దిశగా : నాగర్‌కర్నూల్ నుంచి నాగనూలుకు వెళ్లే మార్గంలో ఉన్న కలువ మీద బ్రిడ్జి లేకపోవడం వల్ల వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, కొన్నిసార్లు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయేవని ఆమె తెలిపారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అత్యవసర రోగులు కూడా ఈ సమస్యతో నానా కష్టాలు పడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ సమస్యను గత ప్రభుత్వాల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదని విమర్శించారు.



# ప్రచారంలో దూసుకెళ్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- కొల్లాపూర్ రాజకీయ ముఖచిత్రం మారుస్తున్న జూపల్లి ప్రచారం
- హామీలు ఇచ్చే వారికి కాదు అమలు చేసే వారికి ఓటు వేయండి



**కొల్లాపూర్. సూర్యన్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల వేళ పట్టణం మొత్తం రాజకీయ ఉత్సాహంతో మార్మోగుతోంది. ప్రతి వీధిలో చర్చ, ప్రతి చౌరస్తాలో మాట ఈసారి ఎవరు? అన్న ప్రశ్నకు కాంగ్రెస్ శిబిరం ధీమాగా ఇస్తున్న సమాధానం ఒక్కటే కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. ఈ ఉత్సాహానికి కేంద్ర బిందువుగా మారారు మంత్రి జూపల్లి కృష్ణారావు. ఉదయం నుంచి రాత్రి వరకు వార్డు వార్డుగా సాగుతున్న ఆయన ప్రచారం ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఇంటింటి ప్రచారం, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్స్‌తో మంత్రి జూపల్లి ప్రచారం దూకుడుగా కొనసాగుతోంది .ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతున్న మంత్రి జూపల్లి, సమస్యలు వింటూ పరిష్కారాలపై స్పష్టమైన హామీలు ఇస్తున్నారు. హామీలు ఇచ్చి మరిచిపోయే ప్రభుత్వం కాదు ఇది. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన చెబుతున్న మాటలకు ప్రజల నుంచి హర్షధ్వానాలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ అన్ని వార్డులు గెలుచుకోవడమే మా ముందున్న లక్ష్యం. కొల్లాపూర్ అభివృద్ధికి అడ్డుగా నిలిచిన అశక్త పాలనకు ఈ ఎన్నికలతో ముగింపు పలుకుతాం.

మిగతా 2లో

## మరో 8 సంవత్సరాలు

# కాంగ్రెస్ ప్రభుత్వమే

- నాడు సంక్షోభం.. నేడు సంక్షేమం.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** రానున్న మరో ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్‌పార్టీనే అధికారంలో ఉంటుందని నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 33, 24 వార్డులలో మార్నింగ్ వాక్ చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి,33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మాధవి, నాచీ రమేష్, అదేవిధంగా 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న జయమ్మ శ్రీనివాసులుకు మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతూనే ఇప్పటికీ వనపర్తి పట్టణంలో 50 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం,

మిగతా 2లో

## మున్సిపల్ ఎన్నికల్లో

# నన్ను ఆదరించి గెలిపించండి



- యువకుడిగా విద్యవంతుడిగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి
- మున్సిపాల్టీ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తా
- 16 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి డిల్లికర్ సరస్వతి జనార్ధన్

**మద్దూరు సూర్యన్యూస్:** మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి 16 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డిల్లికార్ సరస్వతి జనార్ధన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం16 వార్డులో విస్తృతంగా మద్దతు దారులతో కలిసి ఇంటిటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సరస్వతి జనార్ధన్ మాట్లాడుతూ సూర్య న్యూస్ తో మాట్లాడుతూ ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గం అయిన మద్దూరు మున్సిపాల్టీలో నాకు 16 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారు అలాంటి అవకాశం కల్పించిన నియోజక వర్గ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ పెద్దలు నా మీద నమ్మకంతో బిఫార్మ్ ఇచ్చిందుకు నమ్మకంతో పార్టి పెద్దల సహకారంతో వార్డు ప్రజల నాకు సహకరించి పెద్దమొత్తంలో మెజార్టీతో గెలిపించాలనరు మద్దూరు మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమన్నారు స్థానిక ఎమ్మెల్యే ముఖ్య మంత్రి సహకారంతో వార్డు పరిధిలో

2లో





# ఎన్నికల్లో గెలిపిస్తే రోడ్డు విస్తరణలో కోల్పోయిన బాధితులకు అండగా నిలబడతా

- మున్సిపల్ ఎన్నికల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి
- మాజీ మార్కెట్ ఛైర్మన్ గౌని బుచ్చారెడ్డి




**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు పట్టణంపై, రాజకీయంపై పూర్తి అనుభవం ఉన్న వాళ్లే ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు అని మాజీ మార్కెట్ ఛైర్మన్ గౌని బుచ్చారెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరులో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పార్టీ అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. పెబ్బేరు మున్సిపల్ ఎన్నికల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున 6 మంది పోరులో తలపడనున్నారని తెలిపారు. 4వ వార్డు నుంచి జయశ్రీ, 5వ వార్డు నుంచి శ్యామలమ్మ, 7వ వార్డు నుంచి సురేష్, 8వ వార్డుకు గౌని బుచ్చా రెడ్డి, 11వ వార్డుకు ఫరీదా బేగం, 12వ వార్డులో మేకల సుమతి పోటీలో ఉన్నట్లు తెలిపారు. తమ కౌన్సిలర్ అభ్యర్థుల గుర్తైన సింహం గుర్తు పై ఓటు వేసి తమను గెలిపిస్తే అభివృద్ధికి మరో రూపు తీసుకువస్తామని చెప్పారు. గతంలో సర్పంచ్ గా చేసిన అనుభవం ఉంది కనుక పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తామని.. మున్సిపల్ ఛైర్మన్ సీటును సైతం తమ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ముందుగా ఆయన పట్టణానికి ప్రధాన ఆదాయ వనరైన సంత గురించి మాట్లాడారు. ఒక సక్రమమైన పద్ధతిలో కాకుండా అనవసర ఆలోచనలతో సంత వివాదాన్ని కొందరు తప్పుదోవ పట్టించారని చెప్పారు. సంత లేకపోతే పెబ్బేరు అభివృద్ధి శూన్యమని, ఎప్పటికైనా సంత పెబ్బేరుకే చెందాలని అన్నారు. ఒక వేళ సంత స్థలం ఎండోమెంటుదే అయితే అది మున్సిపాలిటీ లీజుకు తీసుకొని నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. ఎవరైనా వ్యక్తులకు చెందిన భూమి అయితే భూమికి సంబంధించిన వారితో మాట్లాడి సంతను ఇక్కడే ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. పెబ్బేరుకు ఔటర్ రింగ్ రోడ్డు, వనపర్తి రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. నాలుగైదు రోజుల నుంచి పట్టణ ప్రజల నుంచి సింహం గుర్తుపై ఎనలేని స్పందన వస్తోందని, దుర్గమ్మ తల్లి వాహనమైన సింహం గుర్తు తమకు రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పక్కా

- మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్
- అయిజ మున్సిపాలిటీకి రూ. 20 కోట్ల నిధులు తెచ్చాం




**ఐజ సూర్యన్యూస్:** అలంపూర్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం అయిజలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలంపూర్ తాలూకాలో అతిపెద్ద మున్సిపాలిటీ అయిన అయిజ ప్రాధాన్యతను గుర్తించి, దీని అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ. 20 కోట్ల నిధులను తీసుకువచ్చామని, మిగిలిన రెండు మున్సిపాలిటీలకు రూ. 15 కోట్ల చొప్పున కేటాయించి అభివృద్ధికి సహకరిస్తున్నామని వివరించారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వం నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి, ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ పదవులు ఉన్నప్పటికీ ఈ ప్రాంతానికి ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేకపోయారని దుయ్యబట్టారు. అప్పుడు ఏమీ చేయలేని వారు, ఇప్పుడు కౌన్సిలర్లుగా గెలిచి ఏం చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆశీర్వదించి గెలిపిస్తే, మరిన్ని నిధులు తీసుకువచ్చి పట్టణాలను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో అయిజ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

(మొదటి పేజీ తరువాయి)

అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే డా. రాజేశ్వర్ రెడ్డి చొరవతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు.

**నాగనూలు చెరువుకు కొత్త వెలుగులు :** నాగనూలు చెరువు చాలా పెద్దదైనప్పటికీ గతంలో సరైన సంరక్షణ లేక నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చెరువు సుందరీకరణ పనులు చేపట్టడం ద్వారా భవిష్యత్‌లో సాగునీరు, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

**ప్రజల మధ్యలో ఉన్న పెద్ద లైన్లు తొలగింపు :** పంట పొలాలు, నివాస ప్రాంతాల మధ్యలో ఉన్న పెద్ద లైన్ల వల్ల ప్రజలు ఏళ్ల తరబడి ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గత ప్రభుత్వాలు తెలిసినా పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తొలగించడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు.

**వీధి వీధికి అభివృద్ధి :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి వీధిలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడటం లేదని స్పష్టం చేశారు.

**పేదల సంక్షేమమే లక్ష్యం :** ఇప్పటికే దాదాపు 90 రేషన్ కార్డులు మంజూరు కావడం జరిగిందని, అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సుమారు 40 ఇళ్లు మంజూరు అయి నిర్మాణ దశలో ఉన్నాయని ఆమె వివరించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందనడానికి నిదర్శనమని అన్నారు.

**పారిశుధ్యంతో ఆరోగ్యకరమైన వార్డు :** వార్డులో పారిశుధ్య సమస్యలను పూర్తిగా పరిష్కరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇంటింటా చెత్త సేకరణ, డ్రైనేజీ కాలువల శుభ్రపరిచే పనులు, దోమల నివారణ చర్యలు క్రమం తప్పకుండా చేపడతామని చెప్పారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన పారిశుధ్య వ్యవస్థను పటిష్టం చేయడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా జీవించే పరిస్థితులు ఏర్పడతాయని ఆమె పేర్కొన్నారు.

**మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యం :** మహిళల భద్రత, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. మహిళలకు అవసరమైన పథకాలు, ఆర్థిక సహాయం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారు ఆత్మగౌరవంతో జీవిస్తారని అన్నారు . వీధి లైట్లు, సీసీ రోడ్లతో మహిళలు రాత్రివేళల్లో కూడా భయంలేకుండా తిరుగవచ్చని తెలిపారు.

**ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటా :** ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, తనను నమ్మి ఓటు వేసి గెలిపిస్తే, వార్డు అభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుంటానని, ఏ చిన్న సమస్య వచ్చినా ప్రజల తరఫున పోరాడతానని సి. వసంత సంతోష్ గౌడ్ భరోసా ఇచ్చారు. "ప్రజలే నా బలం… ప్రజలే నా శక్తి" అంటూ కాంగ్రెస్‌తోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని ఆమె అన్నారు. ఈ రోజు జరిగిన ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ గౌడు, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)



కాంగ్రెస్ పార్టీకి కొల్లా పూర్ ఎప్పటికీ కంచుకో టగానే ఉంటుంది అని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూ రు, పేదల సంక్షేమం, పట్టణ అభివృద్ధి పనుల పై స్పష్టమైన హామీలు ఇస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి తెలిపారు. హంగులు, ఆర్భాటాలకు వెళ్లి అప్పులు చేయవద్దని, పిల్లల చదువుపై దృష్టి పెట్టాలని ప్రజలకు సూచించారు. మంత్రి జూపల్లి ప్రచారానికి మహిళలు, యువత, వృద్ధులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ప్రజల మధ్యే ఉండే నాయకుడు సమస్యలకు వెంటనే స్పందించే మంత్రి అంటూ ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ స్పందనే కాంగ్రెస్ బలంగా మారిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. కొల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న పాత పునాది, ప్రస్తుతం ప్రభుత్వ పనితీరు, మంత్రి జూపల్లి దూకుడు ప్రచారం కలిసి ఈ ఎన్నికలను కాంగ్రెస్ వైపే తిప్పుతున్నాయనే అభిప్రాయం బలపడుతోంది. ఫలితంగా, ఈసారి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్న నమ్మకం కార్యకర్తల్లోనే కాదు... జనాల్లోనూ కనిపిస్తోంది.

## నన్ను ఆదరించి గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)



పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇప్పటికే డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు . ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీలు వేసి రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సరస్వతి జనార్ధన్ పేర్కొన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవలసినదిగా వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థి మద్దతు దారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వమే

(మొదటి పేజీ తరువాయి)



23 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ విద్యార్థులకు వసతి గృహాల నిర్మాణం రాజభవణ పునరుద్ధరణ, గల్లీలలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పది సంవత్సరాల పాలనలో మురికి కూపాలుగా మారిన కాలనీలలో డ్రైనేజీల నిర్మాణం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి కాలనీలను సుందరంగా మార్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఆయన అన్నారు. మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని వనపర్తిని అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు యువకులు, మహిళలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళారుల చేత రైతులు మోసపోవద్దు : మార్కెట్ సెక్రెటరీ శివరాజ్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** దళారుల చేత రైతులు మోసపోవద్దని వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ శివరాజ్ తెలిపారు. బుధవారం మార్కెట్ యార్డులో వేరుశనగ గరిష్ట ధర 9401, మోడల్ ధర 7709, కనిష్ట ధర 7676, అదేవిధంగా కందులు గరిష్ట ధర 7789, మోడల్ ధర 7709, కనిష్ట ధర 7676 ధర పలికింది. 86 మంది రైతులు 757 క్వింటాల వేరుశనగ, కందులను మార్కెట్ యార్డులో విక్రయించారు, తూకాల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు సెక్రటరీ శివరాజ్ తెలిపారు, రైతులు పండించిన తమ ధాన్యాన్ని మార్కెట్ యార్డులోనే విక్రయించాలని సెక్రెటరీ సూచించారు. మార్కెట్‌యార్డ్‌కు వచ్చిన రైతులకు వసతులు సమకూరుస్తున్నట్లు సెక్రెటరీ శివరాజ్ పేర్కొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన ట్రైనీ ఆఫీసర్ల బృందం



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలను పదిమంది గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్ల బృందం సందర్శించారు. ప్రిన్సిపల్ పి. స్వరూప ఘనస్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణంలో అన్ని తరగతి గదులను సందర్శించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సంభాషించారు. వారు అంతర్దృష్టితో కూడిన సెషన్‌లను నిర్వహించారు, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు, ఉన్నత స్థాయి కెరీర్‌ల కోసం విద్యార్థులను ప్రేరేపించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.స్వరూప, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ టి.ప్రీతి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి. విజయ, పి.డి.నిర్మల,పిఈటీ పి, అనిత తదితరులు ఉన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



**కోడేరు, సూర్యన్యూస్ :** మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం మండల స్థాయిలో సీఎం కప్పు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో అండర్ 18 అండర్ 14 ఏజ్ గ్రూపు విద్యార్థులు పాల్గొన్నారు . మండల స్థాయిలో సెలక్షన్ చేయడం కోసం మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో సీఎం కప్పు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎస్సై వేణుగోపాల్ ఉపసర్పంచ్ మాసయ్య పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం వెలికి తీసేందుకు సీఎం కప్పు క్రీడా ఆట పోటీలు ఎంతో దోహదపడతాయని గ్రామ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి అన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలో ఉన్న వింజమూర్ గ్రామ పంచాయతీలో ఉన్న అంగన్వాడి సెంటర్‌లోని గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందజేయడం జరిగిందని అంగన్వాడి టీచర్ నర్మదా తెలిపారు .ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చిన్నారులను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని ఆమెకోరారు. అదేవిధంగా చిన్నారులు అంగన్వాడి సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా బలంగా ఉంటారని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలో ఉన్న చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జానకమ్మ, సుజాత, రమాదేవి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్





**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలోని అయిజ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉధృతంగా ముందుకు సాగుతున్నాయి. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పట్టణ అభివృద్ధికి తాము చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదోడి కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ లక్ష్యమని, గత ప్రభుత్వం రేషన్ కార్డుల వంటి కనీస అవసరాలను కూడా పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటికే అయిజ పట్టణానికి 600 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, పోటీలో ఉన్న 20 మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరో 600 ఇళ్లను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అయిజ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రూ. 15 కోట్లతో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని, హైమాస్టర్ లైట్ల ఏర్పాటుతో పట్టణాన్ని కాంతిమయం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన గుర్తు చేశారు. మార్చి 30వ తేదీ నుంచి అర్హులందరికీ పెన్షన్లు అందజేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని భరోసా ఇచ్చారు. విద్యావంతులు, రాజకీయ అనుభవం ఉన్న యువకులకు ఈ ఎన్నికల్లో అవకాశం కల్పించామని, రోడ్లు, డ్రైనేజీలు, సన్నబియ్యం, రుణాలు వంటి సౌకర్యాలు మెరుగుపడాలంటే అధికార పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకపురం రాముడు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, మేడికొండ లక్ష్మీకాంతారావు మరియు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో బీఆర్ఎస్ ప్రచార హోరు

**- ప్రజల మధ్యకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రచారం**





**కొత్తకోట సూర్యన్యూస్:** కొత్తకోట పట్టణంలో మునిసిపల్ ఎన్నికల ప్రచారం ఉధృతంగా కొనసాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 1, 2, 3 వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రజలతో కలిసి ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆల వెంకటేశ్వర్ రెడ్డికి ప్రజలు అపూర్వ ఆదరణ పలికారు. ప్రచార బృందంతో కలిసి ముందుకు సాగుతున్న సమయంలో పెద్ద సంఖ్యలో ప్రజలు వెంట నడుస్తూ ఘన స్వాగతం పలికారు. "జై బీఆర్ఎస్" నినాదాలతో కొత్తకోట వీధులు మారుమ్రోగాయి. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కొత్తకోట పట్టణ అభివృద్ధి, పేదల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ అభ్యర్థులకు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటేనే కొత్తకోట పట్టణానికి నిధులు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను, హామీలను మాట మార్చి ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాబోయేది కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లామని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటా బీఆర్ఎస్‌కే స్పందన ప్రజల తీర్పు స్పష్టం

**- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**
**- ప్రజల నమ్మకం మా బలం గడపగడప ప్రచారంలో బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు**





**కొల్లాపూర్. సూర్య న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నిర్వహించిన గడపగడప ప్రచారంలో ప్రజల స్పందన స్పష్టంగా బీఆర్ఎస్ వైపేనని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ గుర్తించి మాట్లాడారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు కాంగ్రెస్ పాలనపై ఉన్న అసంతృప్తిని బహిర్గతం చేశాయని వారు అన్నారు. వార్డులన్నీ తిరుగుతూ ప్రజలతో నేరుగా మాట్లాడిన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కాలేదు సమస్యలు అలాగే ఉన్నాయి అంటూ ప్రజలు తమ ఆవేదనను వెల్లగక్కారని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. పట్టణంలో మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై అసంతృప్తి వ్యక్తమవుతుండగా, గతంలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తుచేస్తున్నారని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇంటింటి స్పందన చూస్తే ప్రజల మనసు ఎటు ఉందో స్పష్టంగా అర్థమవుతోంది. మాటల హామీలకు కాదు, పని చేసిన పాలనకే ప్రజలు మద్దతు ఇస్తున్నారు. ఈసారి కొల్లాపూర్‌లో బీఆర్ఎస్ కౌన్సిలర్ల గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ నవీన్ కుమార్ మాట్లాడుతూ గడపగడప ప్రచారంలో ప్రజల నమ్మకం బీఆర్ఎస్‌పై ఉందని స్పష్టంగా కనిపిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం తిరిగి పట్టాలెక్కాలంటే బీఆర్ఎస్‌కే ఓటు వేయాలనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది అని అన్నారు.ప్రచారంలో పాల్గొన్న ప్రజలు తమ సమస్యలను నేతల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని నాయకులు భరోసా ఇచ్చారు. ప్రతి వార్డులోనూ బీఆర్ఎస్‌కు లభిస్తున్న స్పందనతో కొల్లాపూర్ రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇంటింటి మాట ఒక్కటే అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ అనే నినాదంతో ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకర్ గౌడ్‌ను గెలిపించండి... యువతను ప్రోత్సహించండి

### 23వ వార్డులో ముమ్మరంగా ప్రచారం



**సూర్య, వనపర్తిప్రతినిధి:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీకర్ గౌడ్ కుటుంబం రాజకీయ నేపథ్యం, సేవాభావం కలిగి ఉన్న నాయకులని శ్రీకర్‌గౌడ్‌ను గెలిపించండి. యువతను ప్రోత్సహించాలని నిరంజన్ రెడ్డి కూతురు డాక్టర్. ప్రత్యూష అన్నారు. 23వ వార్డులో శ్రీకర్‌గౌడ్‌కు మద్దతుగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీకర్ గౌడ్‌ను గెలిపించి వార్డు అభివృద్ధికి సహకరించాలని ప్రత్యూషా పిలుపునిచ్చారు. ప్రచారశీలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పలుస రమేష్ గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ యుగంధర్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్, ఎంట్ల శ్రీనివాసులు, పెంటన్న, అనాపటిరాము, నందిమల్ల రాములు, రంగన్న తదితరులు ఉన్నారు.

## ఆరవ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా: ఇ. రాజు



**గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికలలో ఆరో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అభ్యర్థి ఇ.రాజు అన్నారు. బుధవారం ఆరో వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, ఎల్లవేళలా వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు వార్డు ప్రజలకు అందేలా చూస్తా : 36వ వార్డు అభ్యర్థి లక్ష్మీ మురళి



**గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో 36వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేస్తున్న అభ్యర్థి లక్ష్మి మురళి వార్డులో గలసమస్యలను పరిష్కరించేందుకు వార్డు కౌన్సిలర్‌గా హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని వార్డులో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు పెన్షన్లు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు వార్డు ప్రజలకు అందేలా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు వేసి నన్ను గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 36వ వార్డు అభ్యర్థి లక్ష్మి మురళి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బుధవారం ఇంటింటి ప్రచారం చేస్తూ గుర్తుకు ఓటు వేస్తే వార్డు సమస్యలను తీర్చేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వార్డ్ ఓటర్లకు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొని ప్రచారం చేశారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడుని కలిసిన రాఘవేందర్ గౌడ్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కల్వకుర్తి మున్సిపాలిటీ 10వ వార్డు బిజెపి అభ్యర్థి నీరుకంటి రాఘవేందర్ గౌడ్ బుధవారం మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న ఎంవిఎస్ కాలేజ్‌లో నిర్వహించిన విజయసంకల్పసభలో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించినట్లు రాఘవేందర్ గౌడ్ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం బిజెపితోనే సాధ్యమన్నారు.

# 13వ వార్డులో ఉత్సాహభరితంగా ఇంటింటి ప్రచారం





**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ కేంద్రం లోని 13వ వార్డులో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి కొత్త శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్ ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ?500కి గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు ?500 బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రత్యేక పథకాలు, ఇందిరమ్మ చీరలు, ఉద్యోగాల భర్తీ వంటి పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల, రైతుల, మహిళల పార్టీ అని, ప్రజల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందని తెలియజేస్తూ తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ



**గద్వాల్ సూర్య న్యూస్ :** బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని నది ఆగ్రహం నందు శ్రీశ్రీశ్రీ స్పటిక రామ లింగేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని, బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథాన్నికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా. అంజనేయ గౌడ్,నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్, మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డు అభివృద్ధికి అండగా ఉంటాం: కౌన్సిలర్ అభ్యర్థి లతా రామకృష్ణ



**గద్వాల్ సూర్య న్యూస్:** గద్వాల్ మున్సిపాలిటీ 12వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేస్తు వార్డులో గల సమస్యలను పరిష్కరించేందుకు వార్డు కౌన్సిలర్‌గా కారుగుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని 12వ వార్డు అభ్యర్థి లతా రామకృష్ణ ఓటర్లను కోరారు. వార్డులో ఉన్న సమస్యలు రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు పెన్షన్లు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు వార్డు ప్రజలకు అందేలా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు వేసి నన్ను గెలిపించాలని వాటి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఇంటింటి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేస్తే వార్డు సమస్యలను తీర్చేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వార్డ్ ఓటర్లకు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొని ప్రచారం చేశారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి: 34వ వార్డు అభ్యర్థి జయలక్ష్మి నాగేందర్ యాదవ్



**గద్వాల సూర్య న్యూస్:** గతంలో తాము కౌన్సిలర్‌గా ఉండి 34వ వార్డు అభివృద్ధికి కృషి చేశామని ప్రస్తుతం తాము గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో ఇంకా అభివృద్ధి చేయడానికి ముందుంటామని 34వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జయలక్ష్మి నాగేందర్ యాదవ్ అన్నారు. బుధవారం వార్డులో ఇంటింటి ప్రచారం చేసి మొత్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొని ప్రచారం చేశారు.

## అయిజలో 'గులాబీ' జోరు : 13వ వార్డులో హోరెత్తిన సీఎం సురేష్ ఎన్నికల ప్రచారం





**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మున్సిపాలిటీ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. బిఆర్ఎస్ పార్టీ తన ప్రచార పర్వంలో 'జెట్ స్పీడ్' ను ప్రదర్శిస్తూ ప్రత్యర్థులకు సవాల్ విసురుతోంది. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ విజయుడు సూచనలతో పార్టీ నాయ కులు, కార్యకర్తలు క్షేత్రస్థాయి లో ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఇందులో భాగంగా 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సీఎం సురేష్ గారు పార్టీ శ్రేణులతో కలిసి వార్డులో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ గడపగడపకు కారు గుర్తును తీసుకెళ్లారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టణ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ వార్డుల పెద్దలు, పార్టీ శ్రేణులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ శ్రేణుల ఉత్సాహం, ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే అయిజలో "కారు జోరు" స్పష్టంగా కనిపిస్తోందని బిఆర్ఎస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పేద ప్రజలకు సేవ చేస్తాను - ఒక్క అవకాశం ఇవ్వండి : జనంపల్లి కిరణ్ బిఆర్ఎస్ అభ్యర్థి



**కొత్తకోట సూర్య న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ వార్డు ఎన్నికలలో భాగంగా పేద ప్రజలకు సేవ చేసే అదృష్టం దక్కిందని, యువకుడిగా ప్రజల ముందుకు వచ్చి ఒక్క అవకాశం ఇవ్వాలని 14వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి జనంపల్లి కిరణ్ కోరారు. కొత్తకోట మున్సిపాలిటీలోని 14వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ యువతకు అవకాశం కల్పించడం గర్వకారణమన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీకు ఏ సమస్య వచ్చినా మీ ఇంటి బిడ్డగా భావించి పరిష్కారం కోసం ముందుకు వెళ్తానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రజల ముందుకు వస్తున్నానని, మీ బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, ప్రేమదానం, ప్రియదర్శం, ఆంధ్రయ్య, శ్యామ్ సుందర్, శాంతిరాజ్, మంద ప్రశాంత్, వికాస్, అమర్, అనిల్, జేమ్స్ పాల్గొన్నారు.

## రెండవ వార్డు కౌన్సిలర్‌గా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### - జీవితమే ప్రజా సేవకు అంకితం
### - కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కుడు గుంట నర్సిములు గౌడ్





**మద్దూరు సూర్యన్యూస్:** గడప గడపలో సమస్యలు తనకు తెలుసని మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే రెండవ వార్డు అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి మన మద్దూరు బిడ్డ అదేవిధంగా ఎనుముల తిరుపతి రెడ్డి నియోజక ఇంచార్జీలు అండగా ఉన్నంత వరకు పట్టణంలోని రెండవ వార్డు అభివృద్ధి కోసం కృత నిక్షయంతో పనిచేస్తూ కాలని సమస్యలు నా ఇంటి సమస్యలుగా చూస్తూ ప్రతి సమస్యను పరిస్కరీస్తామనీ కాంగ్రెస్ పార్టీ రెండవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుడు గుంట నర్సింలు గౌడ్ అన్నారు ముఖ్యంగా రెండవ వార్డులో రోడ్లు, నీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడం, మీని పబ్లిక్ పార్క్,వార్డు కమ్యూనిటీ హాలు, యువతకి ఆట స్థలం వంటి స్థానిక మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నార అంతేకాకుండా స్థానిక వ్యాపారాలు మరియు వ్యవస్థాపకులకు మద్దతుగా విద్య ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలపై దృష్టి పై దృష్టి పెడుతూ పాలనలో పారదర్శకతతో అభివృద్ధి చేస్తామన్నారు.

## 13వ వార్డు కాంగ్రెస్ ప్రచారానికి అపూర్వ స్పందన

### - ప్రచారంలో ముందంజలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బొడ్డుపల్లి పరుశురాం



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** మున్సిపా లిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాలు జోరుగా జరుగుతు న్నాయి. అందులో భాగంగా మున్సి పాలిటీలోని 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డుపల్లి పరుశు రాం ప్రచారానికి అపూర్వ స్పందన వచ్చింది రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీలోని వార్డుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. స్థానికఎమ్మెల్యే మేఘా రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డిల సహకారంతో 13వ వార్డును రెట్టింపు అభివృద్ధి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేయడానికి తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మెన్.పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ నాయకులు అవుల శ్రీనివాసులు, కాగితాల శ్రీనివాసులు, సత్యనారాయణ, ఇంతియాజ్, మధు రెడ్డి, పుట్ట రవి, స్వామి, భరత్, ప్రవీణ్,వినోద, శివ, అనిల్, సమీర్, భాను, వెంకటన, ప్రశాంత్, సాయి, శిదర్ వున్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ దరఖాస్తుకు ఈనెల 22 వరకు అవకాశం

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** ఎస్సీ స్టడీ సర్కిల్, మహబూబ్‌నగర్ జిల్లా బ్రాంచ్‌లో 5 నెలల ఫౌండేషన్ కోర్సు (గ్రూప్-1,2,3 మరియు 4) తో పాటుగా బ్యాంకింగ్, ==దీ మరియు ౹ూజ పోటీ పరీక్షల కోచింగ్ కు గాను దరఖాస్తు గడువును ఈ నెల 22 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీ ఉమాపతి మరియు స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో గల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ అభ్యర్థులు దీనికి అర్హులని తెలిపారు. అభ్యర్థులు tsstudycircle.co.in వెబ్సైటు నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు మార్చి 1 న, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. శిక్షణ కు ఎంపికైన వారికి 5 నెలలు ఉచిత శిక్షణ తో పాటుగా, హాస్టల్ వసతి. భోజన వసతి, స్టడీ మెటీరియల్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు tsstudycircle.co.in నందు నోటిఫికేషన్ చూడాలని, ఇతర వివరాలకు 8977340006 నెంబరు ను సంప్రదించాలని తెలిపారు.

## మక్తల్ మున్సిపల్ ఎన్నికలో నన్ను ఆదరించి గెలిపించండి

### - మక్తల్ మున్సిపాల్టీ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తా
### - మక్తల్ రెండవ వార్డ్ కౌన్సిలర్‌గా మిస్కిన్ నాగరాజ్







**మక్తల్ సూర్యన్యూస్:** మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి అని రెండవ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిస్కిన్ నాగరాజు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రెండవ వార్డులో దండు మక్తల్ లో విస్తృతంగా మద్దతు దారులతో కలిసి ఇంటిటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజ్ సూర్య న్యూస్ తో మాట్లాడుతూ మక్తల్ మున్సిపల్ రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన మంత్రి వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు నా మీద నమ్మకంతో బి పార్మ్ ఇచ్చిందుకు నమ్మకంతో పార్టి పెద్దల సహకారంతో రెండువ వార్డు ప్రజలు నాకు సహకరించి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీతో సాధ్యమన్నారు స్థానిక ఎమ్మెల్యే మంత్రి సహకారంతో వార్డు పరిధిలో పూర్తి స్థాయి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇప్పటికే డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు . ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని నాగరాజ్ విజ్ఞప్తి చేశారు.వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీలు వేసి రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. కాంగ్రెసు పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో రెండవ వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మిస్కిన్ నాగరాజు పేర్కొన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవలసినదిగా వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థి మద్దతు దారులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తం ప్రచార హోరు .. నాగులపల్లి రాధిక జోరు..

### - మీ ఇంటి బిడ్డగా వస్తున్న దీవించి ఆశీర్వదించండి
### - ఇంటింటి ప్రచారం చేపట్టిన రాధికా
### - 6వ వార్డు కాంగ్రెస్ ఆభ్యర్థి రాధికా నర్సిములు









**కోస్గి సూర్యన్యూస్:** కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగులపల్లి రాధికా నర్సిములు మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నాయకులతో కలిసి 6వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నకిష్టప్ప, శ్రీనివాస్ రెడ్డి, పాశం రమేష్, మొత్కు శ్యామ్, గండిట్ సురేష్, టెంట్ నర్సిములుతో కలిసి 6వ వార్డులోని గడప గడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ బిడ్డగా, చెల్లిగా తొలిసారిగా పోటీ చేస్తున్న నన్ను ఒక్కసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న నన్ను దీవించి గెలిపించాలంటూ కోస్గి పట్టణంలోని 6 వలోని శ్యాసం కాలనీ,బృందావన్ కాలనీ వార్డులో ఓటర్లను నేరుగా కలిసి వేడుకున్నారు. అదేవిధంగా కౌన్సిలర్ గా గెలిపిస్తే 6 వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మీ ముందు ఉంచుతానని ఇచ్చిన మాట ప్రకారం వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపాల్టీ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తా

### - నన్ను ఆదరించి గెలిపించండి
### - మక్తల్ ఏడవవార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ నవీద్ పాషా



**మక్తల్ సూర్యన్యూస్:** మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి అని ఏడవ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీద్ పాషా అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఏడవ వార్డులో విస్తృతంగా మద్దతు దారులతో కలిసి ఇంటిటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నవీద్ పాషా సూర్య న్యూస్‌తో మాట్లాడుతూ... మక్తల్ మున్సిపల్ ఏడవ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిట్యాల నిజాం పాషా కు ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పెద్దలు నా మీద నమ్మకంతో బి పార్మ్ ఇచ్చిందుకు నమ్మకంతో పార్టి పెద్దల సహకారంతో ఏడవ వార్డు ప్రజలు నాకు సహకరించి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తో సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అన్ని అబద్ధాలు అని వారి మాటలు నమ్మి మోసపోవద్దని.నన్ను గెలిపిస్తే వార్డు పరిధిలో పూర్తి స్థాయి అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.ఏ పార్టీ కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .అభివృద్ధి కావాలంటే తనను ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని నవీద్ పాషా విజ్ఞప్తి చేశారు.వార్డు పరిధిలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా డ్రైనేజీలు వేసి రోడ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో ఏడవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నవీద్ పాషా పేర్కొన్నారు .అందుకే ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించవలసినదిగా వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభ్యర్థి మద్దతు దారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్ నయం - డాక్టర్ స్వప్న



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మందిని ప్రభావితం చేస్తున్న తీవ్రమైన వ్యాధి క్యాన్సర్ అని, సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని ఆమె స్పష్టం చేశారు. జీవనశైలిలో మార్పులు, స్క్రీనింగ్ పరీక్షలు, రెగ్యులర్ హెల్త్ చెకప్స్ ఎంతో కీలకమని వివరించారు. సరైన జీవనశైలి పాటిస్తే సుమారు 30 నుంచి 40 శాతం వరకు క్యాన్సర్ కేసులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ శిబిరంలో భాగంగా విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రజలు క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుని ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్నతో పాటు డాక్టర్ అభిలాష్, ఎంఎల్‌హెచ్‌పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా మండలి భవన నిర్మాణానికి భూమి పూజ



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలోని కంసానిపల్లి గ్రామంలో మహిళా మండలి భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత మాట్లాడుతూ మహిళల సాధికారతకు మహిళా మండలి భవనం ఎంతో ఉపయోగపడుతుందని, మహిళలకు అవసరమైన సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇది కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ భవన నిర్మాణం మహిళల సామాజిక, ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఏఈ మహేష్,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, కట్ట శేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు. - ఆర్డబ్ల్యూఎస్ ఇంట్రా ఏఈ అక్బర్ పాష



**లింగాల సూర్య న్యూస్:** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండలంలోని ఏ గ్రామంలోనూ ప్రజలు తాగునీటి సమస్యలు ఎదుర్కోకుండా పక్క ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని ఆర్డబ్ల్యూఎస్ ఇంట్రా ఏఈ షేక్ అక్బర్ పాషా సూచించారు. బుధవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో భగీరథ నీటి సరఫరాను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ డ్రింకింగ్ వాటర్ లో భాగంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మండలంలోని వివిధ గ్రామాలలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రయ్య, గ్రామస్తులు స్వామి, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పార్లమెంట్.




**పదర. సూర్య న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు మాక్ పార్లమెంట్. చెలిమి కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు నిరంజన్. కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్పీకర్ గా పి చందు. సెక్రటరీ గా మహాలక్ష్మి. ప్రధానమంత్రిగా గణేష్. ప్రతిపక్ష నాయకుడిగా తిరుపతి వ్యవహరించారు. విద్యార్థులైనప్పటికీ మంచిగా నటించారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్. కృష్ణయ్య. శ్రీరామ్. శంకర్. చందు లాల్. నిరంజన్. జేత్య. హరిలాల్. కృష్ణవేణి. మల్లేశ్వరి. నీలాబాయి.. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి రూ.లక్ష చెక్కు అందజేత

**- నెలకు 3 వేల రూపాయలు పెన్షన్ మంజూరు**

**- తెలంగాణ మీడియా అకాడమీ చేయూత**

**- జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు (టీయూడబ్ల్యూజేహెచ్-143) చందునాయక్**



**లింగాల, సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టు అమరుల కుటుంబాలకు తెలంగాణ మీడియా అకాడమీ అండగా నిలుస్తోందనీ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, టీయూడబ్ల్యూజే (హెచ్--143) చందు నాయక్ తెలిపారు. రాష్ట్రంలో వందలాది కుటుంబాలకు భరోసా కల్పిస్తుందన్నారు.బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మంది జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ మంజూరు చేసి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరగగా, ముఖ్య అతిథులుగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, విద్యా మరియు ప్రజా వ్యవహారాల సలహాదారు కేశవరావులు హాజరయ్యారు.లింగాల మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రఘుపతి రాథోడ్ గత ఏడాది మృతి చెందగా, ఆయన కుటుంబానికి తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును ఆయన భార్య అలివేలుకు అందజేశారు. అలాగే, అలివేలుకు మీడియా అకాడమీ నెలకు రూ.3 వేలు చొప్పున ఐదేళ్లపాటు పెన్షన్ అందించనున్నట్లు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, టీయూడబ్ల్యూజే (హెచ్--143) చందు నాయక్ తెలిపారు. అండగా నిలిచిన తెలంగాణ మీడియా అకాడమీకి, సహకరించిన చందునాయక్‌కు అలివేలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి.



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికకర్షక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సివిల్ సప్లై గోదాం హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సివిల్ సప్లై గోదామ హమాలీలను పాల్గొంటామని తెలియజేస్తూ సివిల్ సప్లై స్టాక్ పాయింట్ కల్వకుర్తి గోదాం ఇన్చార్జి శశిధర్ రావు కు సమ్మె నోటీస్ యూనియన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్, బడా పారిశ్రామికవేత్తలకు దేశ సంపద దోసి పెడుతూ అసంఘటితరంగా కార్మికులు, రైతులకు వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే చట్టాలను అమలు చేయాలని చూస్తున్నదని కేంద్రంపై మండిపడ్డారు. ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి వచ్చి కార్మికులకు తీరని నష్టం చేస్తుందని వెంటనే లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వామపక్షాల పోరాటంతో తెచ్చినటువంటి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేసి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని, నూతన విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో యూనియన్లకు అతీతంగా, ఎలాంటి యూనియన్ లేని కార్మికులు కూడా హమాలీ ఆటో వన నిర్మాణం తదితర అసంఘటిత రంగా కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బాలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు, సివిల్ సప్లై గోదాం హమాలీ యూనియన్ నాయకులు జంగయ్య, యాదయ్య, పర్వతాలు, బీరయ్య, కృష్ణ, నరేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**- అభినందించిన మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి. - ఈ విజయం మండల విద్యార్థులకు స్ఫూర్తి పిడి బాలసుబ్రమణ్యం**



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయికి చేరుకుని ప్రతిభను చాటడం సాధారణ విషయం కాదు. అలాంటి అరుదైన ఘనతను సాధించి పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచారు. జనవరి 28, 29, 30 తేదీలలో నిర్వహించిన 26వ జాతీయ స్థాయి స్వే ఛాంపియన్‌షిప్ 2025,26 పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనతో జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. కఠినమైన పోటీల మధ్య ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణతో ఆడిన ఈ విద్యార్థుల విజయం అందరినీ ఆకట్టుకుంది.ఈ విజయంపై స్పందించిన మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించడం అత్యంత ఆనందకరం. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ముందుండటం అభినందనీయం. ఇలాంటి విజయాలు మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయి అని అన్నారు. విద్యాశాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.పాఠశాల పీడీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో క్రీడలకు ఇస్తున్న నిరంతర ప్రోత్సాహమే ఈ విజయానికి కారణం. విద్యార్థుల విజయం మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని పతకాలు సాధించేలా కృషి చేస్తాం అని పేర్కొన్నారు.గత సంవత్సరంలో కూడా ఇదే పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించడం గమనార్హం. ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థుల కృషి కలిసివచ్చినప్పుడే ఇలాంటి గొప్ప విజయాలు సాధ్యమవుతాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజేతలను ఘనంగా అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరు జాతీయ స్థాయిలో వినిపించడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిసిఆర్బిడిఎస్పీ

**- బాలాజీ నాయక్, - అమరచింత మండల కేంద్రంలో భద్రతా పరిస్థితులపై ఆరా**

**- ఎన్నికల శాంతికి భంగపరిచే ప్రయత్నాలు ఏవైనా కఠిన చర్యలు తప్పవు**

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి :**

**- శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి**



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో అమరచింత మున్సిపాలిటీ పరిధిలోని కాలనీ, ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ శ్రీ బాలాజీ గారు విస్తృతంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టనున్న భద్రతా ఏర్పాట్లపై ఆత్మకూరు సీఐ శివకుమార్, అమరచింత ఎస్సై గార్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ గారు స్పష్టం చేశారు. ఎలాంటి ప్రలోభాలు, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా అమరచింత జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అమరచింత, ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టీ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ గారు, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అప్రమత్తంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూ.50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేనిపక్షంలో నగదు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ శివకుమార్, అమరచింత ఎస్సై స్వాతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలామృతం, నూట్రిషన్ ఫుడ్ పంపిణీ ధరూర్ సర్పంచ్ డి. ఆర్.విజయ్ కుమార్



**ధరూరు సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని హరిజనవాడ అంగన్వాడి కేంద్రంలోని గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు బాలామృతం మరియు న్యూట్రిషన్ ఫుడ్ ను సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్ అంగన్వాడీలతో కలిసి కలిసి న్యూట్రిషన్ ఫుడ్ ను గర్భిణీ స్త్రీలకు అందజేశారు అలాగే సర్పంచ్ను అంగన్వాడి సిబ్బంది సన్మానించారు మరియు ఎస్సీ కాలనీలో వీధిలైట్ల కోసం ఏర్పాటు చేస్తున్న స్తంభాలను సర్పంచ్ పరిశీలించారు. కార్యక్రమంలో సెక్రెటరీ తిరుపతి రెడ్డి, అంగన్వాడీలు వజ్రమ్మ,రజియా బేగం, ఏఎన్ఎంలు మరియు ఆశ వర్కర్లు, నాయకులు చిరుశ్రీధర్, శ్రీనివాసులు,సంజీవ్, మరియు శంకర్ గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోండి ఏడిఏ సంగీత లక్ష్మి, ఏఓ శ్రీలత



**దరూర్ సూర్య న్యూస్:** మండలకేంద్రంలో, మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామాలలో వివిధ ఏరువుల షాపులను తనిఖీ చేసి రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని, రైతులకు యూరియా సరపరలో పారదర్శకత తీసుకవరడానికి యూరియా బుకింగ్ యాప్‌ను ఈ రోజు నుంచి ఉపయోగించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ తెలిపారు. ఇందుకు గాను రైతులు ఫర్టిలైజర్ అప్పిలికేషన్ యాప్ డౌన్లోడ్ చేసుకొని బుక్ చేసుకోవాలని దీనివల్ల యూరియా సరఫరా సక్రమంగా జరిగి, రైతులకి సమయానికి ఎరువులు అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు డీలర్స్, పీఏసిఎస్ వద్ద వేచి చూడాల్సిన అవసరం లేదు. రైతులు ప్రభుత్వం సూచనలు పాటించాలని యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకోవాలి సలహాల కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. యాప్ కొరకు కింద చూపబడిన లింక్ https://play.google.com/store/apps/details?idRcom.org.agri.urea ఉపయోగించి డౌన్లోడ్ చేసుకోగలరు.

## మృతురాలి కుటుంబానికి 5,000 వేలు ఆర్థిక సహాయం : సర్పంచ్ గజ్జి రాముడు



**మల్దకల్ సూర్య న్యూస్:** మండలంలోని చర్ల గార్లపాడు గ్రామంలో మంగళవారం రాత్రి 10 గంటలకు గోవిందమ్మ హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందింది. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ గజ్జి రాముడు బుధవారం గోవిందమ్మ పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఆమె దహన సంస్కరాలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు సర్పంచ్ గజ్జి రాముడు తెలిపారు. వీరి వెంట నాయకులు రామాంజనేయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోగుట్టుకున్న చరవాణి లను బాధితులకు అందజేసిన - ఎస్సై కొండ శ్రీహరి

### కృతజ్ఞతలు తెలియజేసిన సెల్ ఫోన్ బాధితులు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన 1)రవి కుమార్ 2. రాజు 3. పవన్ 4.ఉదయ్ కుమార్ లకు సంబంధించిన సెల్ ఫోన్ లు మిస్సింగ్ అయినాయి. మల్దకల్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు. దీనిపై మల్దకల్ ఎస్సై కొండ శ్రీహరి కేసును దర్యాప్తు చేపట్టి కానిస్టేబుల్ విజయరాజు ద్వారా సిగ్నల్ ను ట్రెస్ చేయించి సెల్ ఫోన్ లను రికవరీ చేయించి బాధితులకు అందజేశారు.ఇందుకు బాధితులు ఎస్సై కొండ శ్రీహరి కు, కానిస్టేబుల్ విజయరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం దేవదారికుంట తాండ గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ మునావత్ మంగమ్మ రతన్ సింగ్ భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంగమ్మ రతన్ సింగ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్య, మహిళా సంక్షేమం, పేదల గృహ అవసరాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు గ్రామ సమాఖ్య సంఘ భవనం ఎంతో దోహదపడుతుందని, మహిళలకు అవసరమైన సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు ఇది కేంద్రంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగమ్మ చంద్రు, పీఆర్ ఏఈ మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ, గ్రామ మహిళా సమైక్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి చందర్ పాల్గొన్నారు. అలాగే వార్డ్ మెంబర్లు ఇస్లావత్ బలరాం, మూడవత్ మాత్రు, మూడవత్ భరత్, సీసీ శ్రీనివాసులు, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరోజ, వివోఏలు చాందిని, గ్రామ నాయకులు రతన్ సింగ్, చంద్రు, భీముడు, జైరాం, జగన్, శ్రీను, మూన్య, తావుర్య, శంకర్, బాలు, మహిళలు హస్లీ, రూప్లి, భారతి తదితరులు పాల్గొని భవన నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు.

## 1వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దుబ్బన్నని భారీ మెజారిటీతో గెలిపించాలి

### - మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా.ఆంజనేయ గౌడ్



**గద్వాల సూర్య న్యూస్:** బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1వ వార్డు నది అగ్రహారం, వెంకంపేటలో బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి చిన్నరాముడు (దుబ్బన్న)కి మద్దతుగా డా.ఆంజనేయ గౌడ్, బాసు హనుమంతు నాయుడు, బీఎస్.కేశవ్ ఇంటి ఇంటికి తిరిగి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి,వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలన మళ్లీ రావాలంటే గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో 'కార్' గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలుచేసే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని, ప్రజలను కాంగ్రెస్ వదిలేసినా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ప్రచారంలో ప్రజల నుంచి లభిస్తున్న మద్దతుతో మున్సిపల్ కార్యాలయంపై బీఆర్ఎస్ జెండా ఎగరటం ఖాయమని,బీఆర్ఎస్ అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గద్వాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, జి.రాఘవేంద్ర రెడ్డి, కోటేష్, జనార్ధన్, అంగడి బసవరాజ్, రంజిత్, రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి ఎంపికలు ధన్వాడ



**ధన్వాడ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది.పోటీలలో వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు వాలీబాల్ కబడ్డీ ఖో --ఖో క్రీడా అంశాలలో పోటీలలో ఎంపికలు నిర్వహించడంజరిగింది జట్టుకు ఎంపికైనటువంటి విద్యార్థులు ఈనెల 7న మరికల్లో నియోజకవర్గ పోటీల్లో పాల్గొంటారని మండల ఇంచార్జి నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో డివైస్ వెంకటేష్ రెడ్డి మరియు ఎంఈఓ గాయత్రి మరియు అనంతసేన పిడి నెల్సన్ పిడి రవికుమార్ పిడి ఆంజనేయులు పిఈటి సౌమ్య పిఈటి నరేష్ పిఈటి బాలరాజ్ పిఈటి. పాల్గొన్నారు.

## మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి

### తిరుపతి ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేయించిన మోహన్ బాబును అరెస్టు చేయాలి. - భరత్ జిల్లా కార్యదర్శి




**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాల పైన ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశ్నిస్తుంటే కిడ్నాప్ చేయించడాన్ని వ్యతిరేకిస్తూ మోహన్ బాబు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల భరత్ మాట్లాడుతూ ,మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాల పైన ప్రశ్నిస్తున్న ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్ ,ఉపాధ్యక్షులు వినోద్ ను యూనివర్సిటీ యాజమాన్యం బౌన్సర్లను పెట్టి కిడ్నాప్ చేయించడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల దగ్గర నుండి దాదాపు 26 కోట్ల రూపాయలను అక్రమంగా వసూలు చేసిన పరిస్థితి ఉంది. ఫీజుల దోపిడీ చేస్తున్న మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి. యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాల పైన ప్రశ్నిస్తున్న విద్యార్థులను బెదిరించడం దేనికి సంకేతం అని అన్నారు. తక్షణమే విద్యార్థుల నుండి వసూలు చేసిన డబ్బులను తిరిగి విద్యార్థులకు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.విద్యార్థి సంఘాలకు మోహన్ బాబు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. లేనియెడల మోహన్ బాబు ఇల్లు ముట్టడి చేస్తాము అని వారు హెచ్చరించారు.విద్యాసంస్థ నడుపుతున్నారా రౌడీయిజం చేస్తారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మణికంఠ , చందు , ప్రకాష్, లక్మణ్, వినోద్,రోహన్, రాహుల్ వేణు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిమాన్వితం శ్రీరామకొండ క్షేత్రం

### స్వయంభూ శ్రీరామ పాదాన్ని దర్శించుకుంటే సర్వపాపాలుమయం..

### అంబత్రయ పీఠాధిపతులు శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి





**కోయిలకొండ సూర్య న్యూస్:** శ్రీరాముడు సేద తీరన శ్రీరామకొండ మహిమాన్వితమై క్షేత్రం అని అంబాత్రయ పీఠాధిపతులు డాక్టర్ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి తెలిపారు. బుధవారం కోయిలకొండ మండల కేంద్రంలో ని శ్రీ రామకొండ ను సందర్శించి స్వయం భూ రామ పాదా నికి ప్రతీక పూజలు నిర్వహించారు. ఏ సందర్భంగా శ్రీ రామకొండ లోని మహిమాన్వితం అయిన కోనేరు .ఇతర ప్రాంతాలను పరిశీలించారు. శ్రీ రామకొండ దేవాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. స్వామికి శ్రీ రామకొండ అర్చకులు ,కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీరామకొండ స్వామి శేష వస్త్రం చే స్వామిని సత్కరించారు. మహిమగల శ్రీరామ పాదాన్ని దర్శించుకుంటే పుణ్యం లభిస్తుందని తెలిపారు. భారతదేశంలోనేఇంత పవిత్రమైన పుణ్యక్షేత్రం దర్శించుకున్నందుకు నా జన్మ ధన్యమైందని ఆయన తెలియజేశారు.కార్యక్రమంలో అర్చకులు రాఘవేంద్రరావు కమిటీ సభ్యులు వెంకట్ నారాయణ ,రాములు, లక్ష్మయ్య ,నాగేష్, రమేష్, రాజు చారి నరేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## నితిన్ నబిన్ సభకు తరలిన బీజేపీ శ్రేణులు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పర్యటనలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన విజయ సంకల్ప సమ్మేళనానికి మండలానికి చెందిన బీజేపీ పార్టీ శ్రేణులు భారీగా ద్విచక్ర వాహన ర్యాలీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, నాయకులు మల్లేష్, యాదయ్య, కృష్ణారెడ్డి, పాశం నరేందర్, రాఘవేందర్ చారి, చెన్నయ్య, బస్వరాజ్, శేఖర్, బాలకృష్ణ, పాశం నర్సింలు తదితరులున్నారు.

## ఆడపిల్లలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు



**ధన్వాడ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ధన్వాడ మండలంలోని కిస్టాపూర్ గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో షీ టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, బ్లాక్ మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా వచ్చే తప్పుడు కాల్స్, మెసేజ్‌లపై అవగాహన కల్పించారు. వేధింపులకు గురైతే నేరుగా షీ టీమ్ పోలీసులను లేదా షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్ 8712670398 ను సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అలాగే ఏ హెచ్ టి యు ద్వారా మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు తదితర నేరాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవితలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**మాగనూర్ సూర్య న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తహశీల్దార్ సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా చైల్డ్ మ్యారేజెస్ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజెస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం చైల్డ్ మ్యారేజెస్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్ మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాలు చట్ట విరుద్ధమన్నారు. బాల్య వివాహాలను నిరోధించడం మన బాధ్యత. ఇది పిల్లల హక్కులను కాలరాయడమే కాకుండా, వారి భవిష్యత్తును అంధకారం చేస్తుందన్నారు. కాబట్టి విద్యార్థుల చదువు పై ప్రత్యేక దృష్టి సారించాలని వారికి బంగారు భవిష్యత్తును అందించాలన్నారు. గ్రామ సర్పంచ్ దండు.జనార్ధనమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఉపసర్పంచ్ పెద్దింటి. రాజు, ఎంపీడీవో శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ ఉమెన్స్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**కృష్ణ సూర్య న్యూస్ :** బీమ నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నవీద్ తెలిపిన వివరాలిలా మండలంలోని సుకూర్ లింగంపల్లి గ్రామంలో తెల్లవారుజామున 5 గంటలకు పోలీసులు గస్తీ తిరుగుతుండగా నెంబర్ టీఎస్ 38 1547,టీఎస్ 38ఎ4624 అనుమానాస్పదంగా ప్రయాణిస్తుండగా పోలీసులు ఆపి తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా ట్రాక్టర్ల నిండా ఇసుకను గుర్తించి పర్మిషన్ పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తరలించారు. ట్రాక్టర్ ఓనర్ మడిచెట్టి దేవప్ప, మారెప్ప లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నవాబుపేట ఏఎస్సై జనార్ధన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని,సైబర్ నేరాల పట్ల అవగాహన ఉంటే తప్ప వాటి నుంచి తప్పించు కోలేరని,లోన్ ఇప్పిస్తామని ఫోన్ చేసి సంప్రదిస్తే వాటిని నమ్మవద్దని,అపరిచితులకు బ్యాంక్ ఖాతా వివరాలు,ఏటీఎం,ఆధార్,పాన్‌కార్డు ఇతర వ్యక్తిగత వివరాలు తెలుపవద్దని,ఎవరైనా సైబర్ మోసానికి గురైతే 1930టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు,కానిస్టేబుల్ రాజు, విద్యార్థులు, యువకులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**- ఆర్ అండ్ బీ, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రమాదాలను అరికట్టాలి.**

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ( ప్రమాదకర ప్రదేశాలు) లో ఇకపై ప్రమాదాలు జరగకుండా రోడ్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నారాయణపేట నియోజక వర్గ పరిధిలోని ప్రమాదకర ప్రదేశాల్లో అర్ అండ్ బీ అధికారులు, మక్తల్ నియోజకవర్గంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన కార్యాచరణ ప్రణాళిక లు రూపొందించుకొని నెల రోజులలో ఆయా బ్లాక్ స్పాట్ లలో ప్రమాద నివారణనే లక్ష్యంగా సాగాలన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బీ అధికారులు పోలీసు శాఖతో కలిసి జిల్లాలోని బ్లాక్ స్పాట్ ల వద్ద ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా కలెక్టర్,ఎస్పీలకు చూపించారు. వీటితో పాటు జిల్లాలోని రోడ్డు మార్గంలో ఇరువైపులా ఉన్న పాఠశాలల వద్ద భారీకేడ్లు ఏర్పాటు చేసుకునే విధంగా ఆయా పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని డిఇఓ గోవిందరాజులు కు ఆమె సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులను గోల్డెన్ అవర్ లో ఆస్పత్రులకు తరలించేందుకు అంబులెన్స్ ల ను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ ను ఆదేశించారు. ఇకపై జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అందరం కలసి కట్టుగా పనిచేద్దామని రోడ్ సేఫ్టీ మీటింగ్ లో తీర్మానించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రియాజ్ హూల్ హాక్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటరమణ, ఆర్టీవో మేఘా గాంధీ, ఆర్టీవో నెంబర్ పోషల్ రాజేష్, డిపో మేనేజర్ లావణ్య, ఎన్ హెచ్ అధికారి, ఆర్ అండ్ బి డీ.ఈ. తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేని వైద్యులు స్కానింగ్ చేస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలో అర్హత లేని వైద్యులు స్కానింగ్ చేస్తే పిసిపి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన జిల్లాస్థాయి బహుళ సభ్య అప్రా ప్రియేట్ అథారిటీ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ స్కానింగ్ సెంటర్ ను సందర్శించి అన్నీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కు సూచించారు. అర్హత లేని డాక్టర్స్ స్కానింగ్ చేయరాదని, ఒకవేళ చేస్తే జైలు శిక్ష తప్పదని ఆమె హెచ్చరించారు. జిల్లాలో తక్కువ జెండర్ రేషియో( నిష్పత్తి) ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి (0-6 ఇయర్స్ ) జెండర్ రేషియో పెంచాలని సూచించారు. మూడేళ్ల క్రితం ఎక్కువ ఉన్న రేషియో ఈ ఏడాది తక్కువ కావడంపై కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తు, కారణాలను విశ్లేషించాలని, గర్భిణి లు రెండోసారి స్కానింగ్ తర్వాత మళ్ళీ స్కానింగ్‌కు రాక పోతే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. అంతకుముందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ (0-6 ఎముఠీ) జెండర్ రేషియో గురించి మండలాల వారీగా వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులను తరచూ తనిఖీ చేసి రికార్డులను పరిశీలిస్తానని కలెక్టర్ కు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డా.వినీత్ కుమార్ గత మూడు సంవత్సరాలుగా జెండర్ రేషియో ఎలా ఉందని ప్రశ్నించారు. 2024-25(955/1000) సంవత్సరంతో పోలిస్తే జెండర్ రేషియో 2025-2026(927/1000)సంవత్సరంలో తగ్గిందని, అందువలన జిల్లాలో ఎక్కువగా అబార్షన్స్ జరిగే హాస్పిటల్స్ మీద ప్రత్యేక నిఘా పెట్టి పరిశీలించాలని సూచించారు. మరీ ముఖ్యంగా ఇద్దరు ఆడపిల్లలు ఉన్న గర్భిణీల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి స్కానింగ్ సెంటర్‌లో ప్రతినెలా 10 ఫామ్ -ఖీ లను ఆడిట్ చేస్తున్నామని అందులో ప్రతిదీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని ఫామ్ -ఖీ ఆన్ లైన్ లో అప్ లోడ్ అయ్యేలా చూస్తున్నామని వివరించారు. ఒకవేళ ఎవరైనా వీటిని ఉల్లంఘిస్తే నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు ఎన్ లింగయ్య, ఐఎంఏ ప్రెసిడెంట్ మల్లికార్జున్, సీ. ఐ. శివ శంకర్ పాల్గొన్నారు.

## ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి:

**- శాంతి భద్రతల పరిరక్షణకు నారాయణపేటలో భారీ ఫ్లాగ్ మార్చ్.**

**- అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్**

**- డీఎస్పీ నల్లపు లింగయ్య**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా, ప్రజలు ఎలాంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భద్రతా భరోసా కల్పించే ఉద్దేశంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అదనపు ఎస్పి వీణ రియాజ్ హుల్ హక్ తెలిపారు. బుధవారం సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసులు, ఖాస్రా బెటాలియన్ల పోలీసులతో కలిసి భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్ ఎస్పీ కార్యాలయం నుండి ప్రారంభమై ఓల్డ్ బస్టాండ్ నుండి మెయిన్ చౌక్, సరబ్ బజార్, పల్లా హనుమాన్ టెంపుల్, జంగిడి గడ్డ, మసుమల్లి దర్గా, అంబా భవాని టెంపుల్, మహంకాళి టెంపుల్, ఓల్డ్ బస్టాండ్ సత్యనారాయణ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు, ఎన్నికల సమయంలో ఎవరూ చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజల్లో నమ్మకం, భద్రతా భావం పెరుగుతుందని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు ఈ ఫ్లగ్ మార్చ్ లో జ× శివ శంకర్, =× లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐ లు నరేష్, వెంకటేశ్వర్లు, రాముడు, కృష్ణ చైతన్య, రాజు, గాయత్రి, శిరీష జిల్లా పోలీసులు, ఖాస్రా బెటాలియన్ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ కలిసిన మండల నాయకులు



**రేవల్లి సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ బుధవారం మహబూబ్ నగర్ రావడం జరిగింది. నితిన్ నవీన్ అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారి తెలంగాణ గడ్డమీద అడుగుపెట్టిన సందర్భంగా రేవల్లి మండలం నుండి పెద్ద సంఖ్యలో పాలమూరు బహిరంగ సభలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు నూతన ఉత్సాహంతో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు గారు మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో జరగబోయే మునిసిపాలిటీ ఎన్నికలలో గతంలో ఎన్నడు లేనంత విధంగా అత్యధిక సంఖ్యలో సీట్లు గెలుపొందాలని, అందుకు అనుగుణంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా దళిత అధ్యక్షుడు, రేవల్లి మండల ఇన్చార్జ్ గంధం ప్రవీణ్ కుమార్గా, వనపర్తి జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్గా, మండల ప్రధాన కార్యదర్శి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బ్రహ్మచారి, శ్రీశైలం, తిరుపతయ్య, జగత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్



**సూర్య ఉండవల్లి న్యూస్:** అలంపూర్‌లో జరిగే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం అలంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణపై అధికారులతో పోలింగ్ నిర్వహణ తదితర వాటికోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. 9 వార్డు కౌన్సిలర్లు గాను పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగారావు జడ్పీ డిప్యూటీ సీఈవో నాగేంద్రం తాసిల్దార్ మంజుల కమిషనర్ శంకర్ ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాసులు పోలీస్ శాఖ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మట్టి రోడ్డు నిర్మాణం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పోమాల గ్రామంలోని పీర్లకుంట కాలనీలో సరైన రోడ్డు సౌకర్యం లేక కాలనీవాసులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామ సర్పంచ్ కవిత నరేష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ బుధవారం నూతన మట్టి రోడ్డును వేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎంసి చైర్మన్ హరలింగం పూజాకార్యక్రమాలు నిర్వహించి రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పనితీరు పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్చ చంద్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, యాదయ్య, విష్ణు, నర్సమ్మ శ్రీశైలం, సంజీవరెడ్డి, ప్రభాకర్, మంగేష్ నాయక్, రాములు, విజయ్, శ్రీశైలం, రవి, వెంకటేష్, ప్రకాష్, వినయ్, రాజు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఎంపిక



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ఘనంగా నిర్వహించారు. ఖో ఖో,వాలీబాల్, క్రీడల్లో క్రీడాకారులు ఉన్నత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పిడి రాకేష్ శర్మ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. కాబట్టి క్రీడాకారులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనార్ధనమ్మ, ఉప సర్పంచ్ రాజు, తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏఎస్ఐ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఇంచార్జీ హెడ్మాస్టర్ బాబు రెడ్డి, టీఎస్ యుటీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, పాల్గొన్నారు.

## బుద్ధారం యాదవ్ కాలనీకి రోడ్డు



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలోని యాదవ్ కాలనీకి బుధవారం రోడ్డు ని ఏర్పాటు చేశారు ఈ కాలనీవాసులకు బస్టాండ్ ప్రాంతాలకు రావాలంటే చుట్టూ తిరిగేవారని ఆ కాలనీలో ఇబ్బందులు ఉన్నాయని సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో గ్రామ పెద్దలతో చర్చించి వారి సహకారంతో రోడ్డును ఏర్పాటు చేశారు దీంతో కాలనీవాసులు సర్పంచి ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖరయ్య ఉపసర్పంచి శివాజీ బి రాజు శ్రావణ్ కుమార్ వెంకటయ్య కావాలి కృష్ణయ్య పెంటారావు ఏ విష్ణు వార్డు సభ్యులు కురుమయ్య లక్ష్మయ్య నరేందర్ బొగ్గు కురుమయ్య శ్రీకాంత్ వెంకటేష్ దస్తగిరి వడ్డే లక్ష్మయ్య కావాలి అంజు శీను మాసయ్య తోళ్ళ రవి భగవంతు పుల్య నాయక్ హనుమంతు అర్జునయ్య రామస్వామి మన్యం చంద్రమౌళి చిన్నయ్య తదితరులున్నారు.

## ఎఫ్ఎల్ఎస్ అమలు పై క్షేత్రస్థాయి పరిశీలన - జిల్లా విద్యాశాఖ అధికారి



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా అర్బన్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రాంనగర్ లో ఎఫ్ ఎల్ ఎస్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ స్టడి ) కార్యక్రమం అమలు తీరును జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 3వ తరగతి విద్యార్థుల ప్రాథమిక చదవడం, రాయడం, గణిత సామర్థ్యాల అభివృద్ధికి చేపట్టిన చర్యలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, యాక్షన్ ప్లాన్ అమలు స్థితి, విద్యార్థుల సాధన స్థాయి మొదలైన అంశాలను సమగ్రంగా విశ్లేషించారు. ఎఫ్ఎల్ఎస్ అమలు తీరుపై పరిశీలన పాఠశాలలో మాక్ టెస్ట్--1 మరియు మాక్ టెస్ట్--2 నిర్వహణకు సంబంధించిన వివరాలను విద్యార్థులను వ్యక్తిగతంగా 1:1 విధానంలో ప్రశ్నించి, ఫలితాలు నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిలో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి, ప్రత్యేకంగా వెనుకబడిన అంశాలను విశ్లేషించారు. ఎస్సీఆర్టీ తెలంగాణ వారు అందించిన మూడవ తరగతి ఎఫ్ ఎల్ ఎస్ ఐటమ్ బ్యాంక్ పాఠశాలలో అందుబాటులో ఉందా లేదా అనే విషయాన్ని పరిశీలించి, దాని వినియోగ స్థితిని సమీక్షించారు. ఐటమ్ బ్యాంక్‌ను యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా తరగతుల్లో ఉపయోగిస్తున్నారా లేదా అనే అంశంపై లోతైన పరిశీలన చేశారు. యాక్షన్ ప్లాన్ అమలు - ప్రస్తుత స్థితి పాఠశాల స్థాయిలో రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను పరిశీలించి, ఆ ప్రణాళిక ప్రకారం తరగతులు నిర్వహిస్తున్నారా, విద్యార్థులతో నిరంతర సాధన జరుగుతున్నదా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రస్తుతం యాక్షన్ ప్లాన్ ప్రకారం భాషలో ఆరవ ప్రశ్న, గణితంలో ఆరవ ప్రశ్నపై విద్యార్థులకు సాధన జరుగుతున్నట్లు గుర్తించారు. విద్యార్థులు ఐటమ్ బ్యాంక్ ఆధారంగా వివిధ ప్రశ్నలపై ప్రాక్టీస్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల చదువు స్థాయిపై ప్రత్యక్ష అంచనా జిల్లా విద్యాశాఖ అధికారి టైమర్‌ను ఉపయోగించి ఎస్సీఆర్టీ ఐటమ్ బ్యాంక్‌లోని పేరాగ్రాఫ్‌ను విద్యార్థులతో చదివించారు. పరీక్ష ఫలితాల ప్రకారం కొందరు విద్యార్థులు సరిగా చదివినట్లు, మరికొందరు విద్యార్థులు చదవడంలో వెనుకబడి ఉన్నట్లు గుర్తించారు. చదవలేకపోతున్న విద్యార్థులకు మరింత ఎక్కువగా సాధన కల్పించాలని, వ్యక్తిగత శ్రద్ధతో బోధన చేయాలని ప్రధానోపాధ్యాయులకు మరియు మూడో తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులకు సూచించారు. జాతీయస్థాయి ఎఫ్ ఎల్ ఎస్ పరీక్ష నేపథ్యంలో సూచనలు ఎఫ్ ఎల్ ఎస్ జాతీయస్థాయి పరీక్ష మార్చి మొదటి వారంలో నిర్వహించనున్న నేపథ్యంలో, జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు. మహబూబ్ నగర్ జిల్లా జాతీయస్థాయి ఎఫ్ఎల్ఎస్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించే విధంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమిష్టిగా బాధ్యతతో యాక్షన్ ప్లాన్ ప్రకారం పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి బృందాల సందర్శన నేపథ్యంలో రాష్ట్రస్థాయి నుంచి ప్రత్యేక బృందాలు జిల్లాలో ఎఫ్ ఎల్ ఎస్ అమలు తీరును పరిశీలించనున్న నేపథ్యంలో, అన్ని పాఠశాలల్లో యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. మాక్ టెస్టుల విశ్లేషణపై సూచనలు మాక్ టెస్ట్--1 మరియు మాక్ టెస్ట్--2లో విద్యార్థులు వెనుకబడిన ప్రశ్నలను ఉపాధ్యాయులు విశ్లేషించి, ఆ ప్రశ్నలపై ఎక్కువసార్లు సాధన చేయించాలని, వేగంగా మరియు ఖచ్చితంగా చేయగలిగే విధంగా శిక్షణ ఇవ్వాలని, విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస స్థాయికి అనుగుణంగా బోధన చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు. సమగ్ర లక్ష్యం ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి మూడవ తరగతిలో చదువడం, రాయడం, గణితంలో నైపుణ్యం సాధించేలా సమర్థవంతమైన బోధన జరగాలని, విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం మానిటరింగ్ చేసి మెరుగుపరచాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ ,కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి సుధాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల ఋణ మాఫీ నిధులు వెంటనే విడుదల చేయండి

### - చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్



**రాజోలి సూర్య న్యూస్:** చేనేత కార్మికులకు ఋణమాఫీ అమలు చేయుటకు వీలుగా 16,26,60,000-00 రూపాయల నిధులు విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ విద్యా సాగర్ కి రాష్ట్ర కార్యదర్శి నీ కలిసి వినతి పత్రం సమర్పించినారుఈ సందర్భంగా చేనేత రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ మాట్లాడుతూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ( ఐ ఎ ఎస్)ని కలిసి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లగా వారు అందుబాటులో లేనందున వారి పేషిలో అందించారు 2024 సెప్టెంబర్ యల్ బి నగర్ లో జరిగిన పద్మశాలి సంఘం సభలొ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల లక్ష లోపు బ్యాంక్ ఋణాలను మాఫీ చేస్తానని ప్రకటించి ఏడాదిన్నర దాటింది. ఋణమాఫీకి సంబందించిన 33 కోట్ల రూపాయలకు జి ఓ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. చేనేత కార్మికులు కన్నులు కాయలు కాచేలా ఎదురు చూసి చూసి 2025 నవంబర్ 20వ తేదీన కమిషనర్ కార్యాలయం నాంపల్లి ముందు ధర్నా చేస్తామని ప్రకటించిన తరువాత ఇంటలిజెన్సీ రిపోర్ట్‌తో ప్రభుత్వ యంత్రాంగం కదిలి ధర్నాకు ఒక రోజు ముందు 33 కోట్ల రూపాయలు విడుదల చేసింది. 2025 నవంబర్ 20 వ తేదీన కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో పాల్గొన్న అయిదు వేల మంది(5000) చేనేత కార్మికులతో కమిషనర్ శ్రీమతి శైలజా రామయ్యర్ ఐ ఎ ఎస్ ఋణమాఫీకి 48 కోట్ల రూపాయలు కావలయును ఇప్పుడు 33 కోట్ల రూపాయలు వచ్చినవి. ఇంకా పదిహేను కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి తెప్పించి ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయని త్వరగా ఋణ మాఫీ అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు కోరగా అదే రోజు హ్యాండ్ లూమ్ టెక్స్ టైల్ జిల్లా కార్యాలయంలకు 27.14 లక్షల రూపాయలను పంపించటం జరిగింది. ఈ లోగా గ్రామ పంచాయతీ నోటిఫికేషన్ రావడంతో ఆగిపోయింది. హామీ ఇచ్చిన ప్రకారంగా కమిషనర్ చొరవ తీసుకుని ప్రభుత్వం నుండి జి ఓ ఆర్ టీ నెం. 07 తేది 13-01-2025 ద్వారా 16,27, 60,000-00 హ్యాండ్ లూమ్ టెక్స్ టైల్ శాఖకు పంపించాలని ఆర్థిక శాఖకు పంపినారు. మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయని ఓట్ల లబ్ది పొందటం కోసం మున్సిపాలిటీలలో ఉన్న చేనేత కార్మికులకు ఋణమాఫీ చేయటం దారుణం. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చేనేత కార్మికులకు నేటి వరకు ఋణమాఫీ అమలు జరగుటకు తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. చేనేత పారిశ్రామిక సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ ఋణమాఫీ, 12 సంవత్సరాల నుండి ఎన్నికలు జరుపకుండా ఉన్న సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని, షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని కోరుతున్నాం. చేనేత సమస్యల సాధన కోసం మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం చేనేత కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

## స్వంత నిధులతో మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తు చేయించిన మగ్దుంపూర్ సర్పంచ్



**లింగాల, సూర్య న్యూస్:** ప్రభుత్వం విడుదల చేసే నిధుల కోసం వేచి చూడకుండా ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ సొంత నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులను చేపడుతున్నారు మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు. వివరాలలోకి వెళ్ళితే మండల పరిధిలోని మగ్దుంపూర్ గ్రామ ప్రధాన రహదారి ప్రక్కన పగిలిపోయిన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను సర్పంచ్ పేరుమాండ్ల పార్వతమ్మ పుల్లయ్య సొంత నిధులతో బుధవారం మరమ్మతులను చేయించి నీటి లీకేజీ ను నివారించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. నిధుల కొరతతో గత నాలుగు నెలల క్రితం ప్రధాన రహదారి పక్కన గల మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు లీక్ అవుతూ పెద్ద గోతి ఏర్పడింది. నిధుల కొరతతో పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు పనులను చేపట్టకపోవడంతో నీరు కలుషితం అవడం కాకుండా వృధా అవుతూ ప్రజలు నాలుగు నెలల నుండి కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు పక్కన నడిచే పాదచారులు, వాహనదారులు నీటి గోతిలో పడే ప్రమాదం నెలకొనడంతో స్పందించిన సర్పంచ్ పేరుమాండ్ల పార్వతమ్మ పుల్లయ్య సొంత ఖర్చుతో జెసిబి సహాయంతో పగిలిపోయిన మిషన్ భగీరథ పైప్ లైన్ బయటకు తీసి మరమ్మతులు చేయించి తాగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు చేపడుతూ నీటి సరఫరా పునరుద్ధరణ చేయించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పేరుమాండ్ల పార్వతమ్మ పుల్లయ్య మాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్య తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు సహకారంతో వివిధ వార్డులలో నెలకొన్న సమస్యలపై త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు కనుగుణంగా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేటు జూనియర్ కళాశాలలు

### ఏఐఎస్ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా సమితి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆఫీస్ సిబ్బంది అలీ కు బుధవారం వినతి పత్రం ఇచ్చారు.రిషి జూనియర్ కాలేజ్ ,వాగ్దేవి జూనియర్ కాలేజ్ ,ప్రతిభ జూనియర్ కాలేజ్ పట్టణంలోని ప్రైవేటు జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ,రికార్డ్స్,ఇంటర్నల్ ఎగ్జామ్ ఫీజుల పేరుతో వేల రూపాయలు విద్యార్థుల నుండి వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయని పేర్కొన్నారు.ఇలాంటి కళాశాలలపై జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు మండిపడ్డారు. సబ్జెక్ట్ ఎగ్జామినర్లు గా వచ్చిన అధ్యాపకులకు కూడా డబ్బుల ఆశ చూపి చాలా ప్రైవేట్ కళాశాలలు విచ్చలవిడిగా మార్కులు వేయించుకుంటున్నారని అన్నారు. దీనిపైన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంటనే స్పందించి ఆయా కళాశాలలో సందర్శించి విచారణ చేపట్టి తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనియెడల అఖిలభారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిర్మాణ బాధ్యులు డి. రాము , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా నాయకులు శ్రీను. శేఖర్ ,సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పై సమైక్యంగా ముందుకు సాగాలి

### సర్పంచ్ మహిపాల్ రెడ్డి



**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని జనుంపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ మహిపాల్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో యువత, గ్రామ పెద్దలు అందరూ కలిసి సమైక్యంగా ముందుకు సాగితేనే గ్రామం అభివృద్ధి పథంలోకి వస్తుందని ఆయన మాట్లాడారు. ఇందుకు గాను ప్రతి ఒక్కరు సమైక్యంగా కృషి చేస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రత్యక్షంగా తమ దృష్టికి తీసుకురావాలని సకాలంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలోని ప్రతి వ్యక్తి కీలకమేనని అందుకుగాను ఎవరికి ఏ సమస్య తలెత్తినా కలిసికట్టుగా పరిష్కరించుకునేందుకు సమైక్యంగా కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలపై గ్రామసభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీను, వార్డు మెంబర్లు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఈఓ నవ్యభారతి, ఈసీ సరిత, హెచ్ఎం సుధాకర్, టి ఏ మల్లికార్జున్, జిపిఓ భాస్కర్ మరియు పంచాయతీ సెక్రటరీ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు సన్మానించిన సర్పంచ్ కుమార్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న అఖిల గ్రామపంచాయతీలోని శివ స్వాములకు ముస్లిం సోదరులు ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామంలో ముస్లిం సోదరులు శివ స్వాములతోకలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామం మొత్తం శివనామస్మరణతో మారు మోగింది. ముస్లిం సోదరులు అందరూ ఐక్యంగా ఉండి అన్నదానం ఏర్పాటు చేశారు. శివ స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన ముస్లింలకు సర్పంచ్ సంపత్ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ ఉపసర్పంచ్ రాజశేఖర్ గౌడ్, ముస్లిం సోదరులు రైమతుల్లా ,కలీం ,రఫీ, చాన్, గౌస్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## కేసు నమోదు

**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని పోలికే పాడు గ్రామానికి చెందిన పిచ్చిగుంట్ల వెంకటేష్ ను సొంత అన్నయ్య వెంకటేష్ దాయాదులు కలసి గాయపరచడంతో తమ్ముడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన వెంకటేష్ హోటల్లో కూర్చొని ఉండగా దాయాదులైన ఆంజనేయులు బాలరాజు చిన్నోడు కలిసి బాట గురించి మాట్లాడుతూ మాట మాట పెరిగి ముగ్గురు కలిసి వెంకటేష్ ని కుర్చీతో కొట్టి గాయపరచడంతో అతని తమ్ముడు వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తున్నారు తమ్ముడు మహేష్ పోలీస్ స్టేషన్లకు వచ్చి పై ముగ్గురిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





**ఐజ సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల లెక్కింపు ప్రక్రియలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అయిజ మున్సిపాలిటీ ఎన్నికల దృష్ట్యా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ కళాశాలనే పోలింగ్ సామాగ్రి పంపిణీ, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్ మరియు లెక్కింపు కేంద్రంగా ఎంపిక చేసిన నేపథ్యంలో అక్కడి సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ సామాగ్రి పంపిణీకి ప్రతి వార్డుకు అవసరమైనన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ అధికారులు మరియు సిబ్బందికి అసౌకర్యం కలగకుండా తగిన వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్ పూర్తయ్యాక బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించి, భద్రతా చర్యలపై ఎన్నికల అధికారులకు దిశానిర్దేశం చేశారు. లెక్కింపు కోసం ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ హాల్స్‌ను పరిశీలించి, ప్రతి వార్డు లెక్కింపు ప్రక్రియను సంబంధిత రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని ఆదేశించారు. కౌంటింగ్ హాల్స్‌లో టేబుల్స్ ఏర్పాటు, సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బంది నియామకంలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల మొత్తం ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, మున్సిపల్ కమిషనర్ సైదులు, తహసీల్దార్ జ్యోతి, ఇరిగేషన్ ఎస్ఈ రహీముద్దీన్, ఈఈ శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల్లో క్రీడాకారుల ఎంపిక



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** సీఎం కప్‌లో భాగంగా ఉప్పునుంతల మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు పీడీ మరియు సీఎం కప్ మండల ఇంచార్జి లక్ష్మణ్ తెలిపారు. మండల పరిధిలోని ఎనిమిది క్లస్టర్ల నుంచి మొత్తం 120 మంది విద్యార్థులు ఎంపికై బుధవారం నిర్వహించిన మండల స్థాయి సెలక్షన్లలో వివిధ క్రీడా విభాగాలకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ కబడ్డీకి 10 మంది, వాలీబాల్‌కు 10 మంది, కోకోకు 12 మంది క్రీడాకారులతో పాటు మరో ఆరు మందిని స్టాండ్‌బైగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అలాగే అథ్లెటిక్స్‌లో వివిధ విభాగాలకు గాను 26 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. మండల తహసిల్దార్ అద్దంకి సునీత విద్యార్థులతో కలిసి కొద్దిసేపు కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ అద్దంకి సునీత, ఎంపీడీవో వరుణ్ తేజ్, గ్రామ సర్పంచ్ చింతగళ్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే పీఎంశ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జెట్రిపోల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్యాంసుందర్, డిప్యూటీ సర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్యతో పాటు విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి. - ఎస్పీడీ.జానకి





**పాలమూరు సూర్య న్యూస్:** క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీడీ జానకి అన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా చేపట్టిన "వాక్ ఫర్ హోప్" మారథాన్ లో ఆమె పాల్గొని అవగాహన కల్పించారు.క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన, నివారణ, గుర్తింపు, సరైన చికిత్సను ప్రోత్సహించడమే లక్ష్యంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన మారథాన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మారథాన్ పిస్తా హౌస్ నుండి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించబడగా కార్యక్రమానికి ప్రభుత్వ వైద్య కళాశాల అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, మహబూబ్‌నగర్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తున్న కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ : మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో భాగంగా, ట్రాఫిక్ నియమాలను కట్టుదిట్టంగా పాటిస్తూ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్‌ను ఎస్పీ డి.జానకి అభినందించారు. సీసీ కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పీసీ--257 యాదయ్య విధులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి ఇంటికి వెళ్తున్న సమయంలో, జిల్లా ఎస్పీ గారు దేవరకద్ర పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తిరిగి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఆయన కనిపించారు. హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వెళ్తున్న కానిస్టేబుల్‌ను గమనించిన జిల్లా ఎస్పీ గారు వాహనాన్ని ఆపి మరీ ఆయనను ప్రశంసించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు పరిశీలన: దేవరకద్ర మునిసిపాలిటీ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎస్పీ డి బీజాలకి బుధవారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, శాంతి భద్రతల పరిరక్షణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టంగా అమలు చేయాలని దేవరకద్ర సబ్ ఇన్స్పెక్టర్ నాగన్నకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా, స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రశాంతమైన మరియు పారదర్శక వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు పంపిణీ, మద్యం సరఫరా, ఉచిత వస్తువుల పంపకాలు లేదా ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ఏవైనా చర్యలు జరిగినట్లయితే, వాటిపై తక్షణమే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## పోలీస్ కానిస్టేబుల్ యాదయ్య ను అభినందించిన జిల్లా ఎస్పీ డి జానకి



**చిన్నచింతకుంట, సూర్య న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో భాగంగా, ట్రాఫిక్ నియమాలను కట్టుదిట్టంగా పాటిస్తూ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ అభినందించారు. సీసీ కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పీసీ--257 యాదయ్య విధులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి ఇంటికి వెళ్తున్న సమయంలో, జిల్లా ఎస్పీ దేవరకద్ర పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తిరిగి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఆయనకు కనిపించారు. హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వెళ్తున్న కానిస్టేబుల్‌ను గమనించిన జిల్లా ఎస్పీ వాహనాన్ని ఆపి మరీ ఆయనను ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించడం వల్ల ప్రాణరక్షణ జరుగుతుందని తెలిపారు. అలాగే ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల జరిగే నష్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా పోలీస్ సిబ్బంది ముందుగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, అప్పుడే సమాజంలో రోడ్డు భద్రతపై సానుకూల మార్పు వస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న కానిస్టేబుల్‌ను గుర్తించి స్వయంగా ఆపి అభినందించడం ద్వారా, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ నిబద్ధతను జిల్లా ఎస్పీ మరోసారి స్పష్టంగా చాటడం జరిగింది.

## త్రాగునీటి సరఫరా పై దృష్టి సారించండి



**వంగూరు సూర్యన్యూస్:** గ్రామాలలో త్రాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో బ్రహ్మచారి అన్నారు. బుధవారం ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిర ఇండ్లు వ్యాపార లైసెన్స్ లు ట్యాక్స్ వసూలు సిటిజన్ సర్వీసులు తాగునీటి సరఫరా పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో సంబంధిత అధికారులు పాలనా విషయాల్లో అశ్రద్ధ చూపవద్దని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరసింహులు ఆర్‌డబ్ల్యూఎస్ ఏ ఈ సూర్య ఏపీఓ శివ శంకర్ గౌడ్ ఈసీ కిషన్ పంచాయతీ కార్య దర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చదువుతోనే సామాజిక న్యాయం

### - ఎస్సీ డిడి జి సునీత



**పాలమూరు సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరూ చదువుకోవడం వల్లనే సామాజిక న్యాయం సాధించవచ్చు అని ఎస్సీ డీడీ జి.సునీత అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయ దినం సందర్భంగా బుధవారం క్రిస్టియన్ పల్లి ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత సామాజిక వివక్ష లేని సమా జాన్ని రూపొందించడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఉద్యోగాలు సంపాదించి ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం వ్యాస రచన, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వసతి గృహ సంక్షేమ అధికారి డా కృష్ణ మోహన్ ను అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్సీ.డి.డి సుదర్శన్, వసతి గృహ సంక్షేమ అధికారి రవి కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యంగ్ జీనిఎస్ అవార్డులకు లిటిల్ స్కాలర్స్ విద్యార్థులు ఎంపిక



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీలో లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డులకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ మీనిగ ప్రభావతి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు.సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డులో ప్రత్యేకంగా ఇచ్చే టీటీటీడీ గురుబ్రహ్మ అవార్డుకు ఎంపికయ్యారని తెలిపారు.విద్యార్థులలో పి.శశికృష్ణ 2వ తరగతి,ఎం. పవన్ కుమార్ యాదవ్ 9వ తరగతి,బి.నిఖిల్ 7వ తరగతి,రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్,జిల్లాస్థాయిలో ఒకటవ రెండవ ర్యాంకులు సాధించారు.కావున హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,హీరో శ్రీకాంత్ నటుడు శివాజీరాజా, సూచీర్ ఇండియా అధ్యక్షులు లయన్ కిరణ్ ప్రిన్సిపాల్ ను సన్మానించి షీల్డ్ లను అందించారు.అదే విధంగా లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలలో ఒకటిగా నిలిచినందుకు మెమెంటో లను ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు మీనిగ ప్రభావతి వెంకటయ్య తెలిపారు.లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలలో ఒకటిగా నిలిచినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎంకప్‌లో గెలుపొందిన క్రీడా విద్యార్థులకు బహుమతులు అందజేత





**చిన్నచింతకుంట, సూర్య న్యూస్ :** మండల పరిధిలో లాల్ కోట గ్రామంలో మండల్ స్థాయి సీఎం కప్ 2026 క్రీడలను ఉన్నత పాఠశాల లో క్రీడా మైదానంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని చిన్న చింత కుంట మండలంలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన టీంలు మండల స్థాయిలో పోటీ పడడం జరిగింది ఈ కార్యక్రమం సీఎం కప్ కన్వీనర్ ఎంపీడీవో లక్ష్మీనరసింహులు, అధ్యక్షతన, కో కన్వీనర్లు తహసిల్దార్ కె ఎల్లయ్య, మండల విద్యాధికారి పి మురళీకృష్ణ జిహెచ్ఎం సమక్షంలో క్రీడలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ హాకీ క్రీడా మాంత్రికుడైన శ్రీ మేజర్ ధ్యాన్ చంద్ ఆదర్శంగా తీసుకొని చక్కటి విలువలతో మంచి క్రీడాకారులుగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపచేయాల్సిందిగా ఆకాంక్షించారు రాబోయే ఒలింపిక్స్ క్రీడలలో మన దేశ పక్షాన మన రాష్ట్ర క్రీడకారులుగా ఎదికి పాల్గొని బంగారు పతాకాలను మేజర్ ధ్యాన్ చంద్ వాలే తీసుకురావాలని వారు కోరారు అనంతరం సీఎం కప్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , గోపాల్ ఉప సర్పంచ్ కె రవికుమార్ వార్డ్ మెంబర్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజు మండల సి ఆర్పిలు విజయసింహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

### - ఎమ్మెల్యే సతీమణి జి కవిత మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** క్రీడలతోనే మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి జి కవిత అన్నారు బుధవారం మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం గా నిర్వహించిన దమగ్నాపూర్ ప్రీమియర్ లీగ్ డిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆమె





ముఖ్యఅతిథిగాపాల్గొని బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి ఎం ఆర్ సతీమణి జి కవిత మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యాన్ని దానిపెంపొందించేందుకు దోహదపడతాయన్నారు క్రీడలు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి వీరేశం కృష్ణ కుమార్ రెడ్డి గోవర్ధన్ మల్ రెడ్డి గ్రామ యువకులు పాల్గొన్నారు

## చిన్నంబావి మండల జడ్పీటిసి రేసులో కొప్పునూరు గ్రామ వాసి

### - జడ్పీటిసి అభ్యర్థి తగరం కురుమయ్య (కాన్సిరాం)



**చిన్నంబావి / సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల కేంద్రంలోని చిన్నంబావి మండల జడ్పీటిసి అభ్యర్థి పోటీలో ఉంటున్న తగరం కురుమయ్య కాన్సిరాం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ విలేకర్ల సమావేశంలో జడ్పీటిసి అభ్యర్థి తగరం కురుమయ్య మాట్లాడుతూ జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికల్లో చిన్నంబావి మండలం నుండి జడ్పీటిసి అభ్యర్థిగా పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నట్టు ఈ సమావేశంలో తెలియజేయడం జరిగింది. అధిష్టానం ఆదేశిస్తే చిన్నంబావి మండల జడ్పీటిసి అభ్యర్థిగా ఉంటూ అత్యధిక మెజార్టీతో గెలిచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా సమావేశంలో తెలియజేస్తారు. చిన్నంబాయి మండలంలోని గత 25 సంవత్సరాల నుంచి వివిధ గ్రామాల ప్రజలకు ఎంతో సుపరిచితుని, పరిచయం ఉన్న వ్యక్తిని, అని ఈ సందర్భంగా తెలియజేశారు. చిన్నంబావి మండల పరిధిలోని కొన్ని గ్రామాల లో ఉన్న స్నేహితుల తో ఆలోచన చేసి వారందరి నిర్ణయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఈ సమావేశంలో తెలియజేయడం జరిగింది. రాబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్ని గ్రామాల ప్రజలు నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్ని గ్రామాల ప్రజలను ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## అల్లంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దే హవా



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** అల్లంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి మద్దిలేటి ఉండవల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ కార్యదర్శి రమణ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న అలంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించాలని మాజీ జెడ్పిటిసి మద్దిలేటి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోరారు. అల్లంపూర్ పట్టణంలోని అన్ని కౌన్సిలర్లను అభ్యర్థులతో కలిసి ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అల్లంపూర్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకే అధికారం ఇవ్వాలని మున్సిపాలిటీ చైర్మన్గా ఇస్మాయిల్ కు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అండదండలతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గెలిపించాలని వారు కోరారు. అల్లంపూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లోనూ వెనకబడి ఉందని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని వారు కోరారు. ఈనెల 11న జరిగే పోలింగ్ నాడు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. హిమాంపురం ప్రచారంలో చైర్మన్ అభ్యర్థి అయిన ఇస్మాయిల్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు సుమారు 200 మంది పైగా ప్రచారంలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
5 ఫిబ్రవరి 2026

# దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

**- దేవరకద్ర వాడవాడలో భారీ ఎత్తున ర్యాలీ**
**- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పల్లె రవి**



**దేవరకద్ర, సూర్య న్యూస్ :** దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరవేయాలి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పల్లె రవి. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీలో భారీగా ర్యాలీ నిర్వహించి, 12 వార్డులలో అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లను కలిశారు. అభిమానుల ఇళ్లకు వెళ్లారు. దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ టీవీ అభ్యర్థి కాటం అనితమ్మకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమును తెచ్చిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకే దక్కుతుందని, తమ విజయాన్ని ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రమంతా ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీలో 12 వార్డులు గెలిపిస్తే అన్ని విధాల వార్డులను అభివృద్ధి చేసి, ఆదర్శ వార్డులగా తీర్చిదిద్దామన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ఓట్లు అడిగారు. 12 వార్డులో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తాను ముందుండి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. సి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కేసీఆర్ మద్దతు పలుకాలని వారు కోరారు.ఏది ఏమైనా దేవరకద్ర మున్సిపల్ పై బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు, మరియు మండల నాయకులు జెట్టి నరసింహారెడ్డి, కర్ణం రాజు, శ్రీకాంత్ యాదవ్, దొబ్బలి ఆంజనేయులు, మున్నూరు బాలరాజు, చర్మారెడ్డి, యుగంధర్ రెడ్డి, గౌస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్‌గా గెలిపించండి ఆశీర్వదించండి

**- 10 వ వార్డు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తా**
**- కాంగ్రెస్ పార్టీ 10 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గోవిందు**
**- బిఆర్ఎస్ పార్టి నుండి 100 మంది కాంగ్రెస్‌లో చేరిక**









**మద్దూరు సూర్య న్యూస్ :** గడప గడపలో సమస్యలు తనకు తెలుసని మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే 10 వ వార్డు అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి మన కొడంగల్ బిడ్డ అదేవిధంగా ఎనుముల తిరుపతి రెడ్డి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అండగా ఉన్నంత వరకు పట్టణంలోని 10 వార్డు అభివృద్ధి కోసం కృత నిశ్చయంతో పనిచేస్తూ కాలని సమస్యలు నా ఇంటి సమస్యలుగా చూస్తూ ప్రతి సమస్యను పరిస్కరీస్తామనీ కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గోవిందు అన్నారు ముఖ్యంగా 10 వ వార్డులో రోడ్లు, నీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడం, మీని పబ్లిక్ పార్క్,వార్డు కమ్యూనిటీ హాలు, యువతకి ఆట స్థలం వంటి స్థానిక మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు అంతేకాకుండా స్థానిక వ్యాపారాలు మరియు వ్యవస్థాపకులకు మద్దతుగా విద్య ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలపై దృష్టి పెడుతూ పాలనలో పారదర్శకత తో అభివృద్ధి చేస్తామన్నారు, బిఆర్ఎస్ పార్టీ నుండి 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి పార్టిలో కలిశారన్నారు పార్టిలో చేరినా వారు గోటూర్ డాక్టర్ నర్సింలు, పకిరప్ప, రాజు, అంజి, మల్లేష్, గంగప్పా, చుక్కప్ప, లాలప్ప చెన్నప్పా,పెద్ద రాజు, తిరుమలప్ప, గండెప్ప, కర్రెప్ప, మహిపాల్, తదిరులు పార్టిలో చేరారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**
**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





**కల్వకుర్తి సూర్య న్యూస్:** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు, మూడో వార్డు లలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండేళ్ల ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, అనేక సంక్షేమ పథకాలు అందించిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు, పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇటీవల 15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో కల్వకుర్తి ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిందని ఆయన దుయ్యబట్టారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలకు సూచించారు, మాయ మాటలు చెప్పే పార్టీలను ప్రజలు నమ్మొద్దని పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు బద్దతు తెలపాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. 22 వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ చైర్మన్ చారకొండ వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్, కౌన్సిలర్ అభ్యర్థులు ప్రియాంక, లాలు నాయక్, జమ్ముల శ్రీకాంత్, శేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

## జిల్లా తెచ్చిన కేసీఆర్‌కు అండగా ఉంటారో..

# జిల్లా రద్దు చేస్తానంటున్న రేవంత్ రెడ్డిని ఆదరిస్తారో ప్రజలు ఆలోచించుకోవాలి

**- బకాయిలు చెల్లించలేని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికత లేదు**
**- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





**సూర్య, వనపర్తిప్రతినిధి:** జిల్లా తెచ్చిన కేసీఆర్ కు అండగా ఉంటారో..జిల్లా రద్దు చేస్తానంటున్న రేవంత్ రెడ్డిని ఆదరిస్తారో ప్రజలు ఆలోచించుకోవాలని మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 3, 4, 15, 16, 17 వార్డుల బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు ఇమ్రాన్, సిరిగిరిమన్నెం, సుజాత, అయేషా, బాలరాజు తరపునఆయన కార్నర్ మీటింగ్ ద్వారా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా 24గంటలు నీళ్లు ఇచ్చామని, మురికి కూపంగా ఉన్న నల్లచెరువు, కందకాన్ని వినియోగంలోకి తెచ్చి ఆధునీకరణ చేశామని అన్నారు.పాత పట్టణం అభివృద్ధి చెందాలని ఆర్టిఏ కార్యాలయం, మాత శిశు సంక్షేమ కేంద్రం, క్రిటికల్ కేర్ సెంటర్ ఏర్పాటు చేశామని మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిస్తే మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

***నిరంజన్ రెడ్డి హయశీలో పట్టణ అభివృద్ధి : మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్***

ఉద్యమ నాయకునిగా అనేక సార్లు వనపర్తి వచ్చానని, నిరంజన్ రెడ్డి హయశీలోనే అభివృద్ధి అయిన విషయం నెమరువేసుకొని ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని మాజీ శాసన మండలి చైర్మన్.స్వామి గౌడ్ అన్నారు. 10ఏండ్లలో అనితర సాధ్యమైన అభివృద్ధి సాధించారు కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి.లక్ష్మయ్య,పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, వేణు గోపాల్, గంధం. బాలపీరు, గులాం ఖాదర్ ఖాన్,బొబ్బిలి. ప్రేమ్ కుమార్, నీలస్వామి, చిట్యాల. రాముసయ్యద్. జమీల్, సూర్యవంశం. గిరి, జోహెబ్ హుస్సేన్, మంద రాము తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757